ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 11-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 299 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## అవినీతి ఆరోపణలు

అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా


2 లో


## మోనాలిసా పెళ్లిలో ఊహించని ట్విస్ట్..భర్తపై పోక్సో కేసు నమోదు!


2 లో

## రైతు భరోసాపై కీలక అప్డేట్


2 లో

## కడపలో ప్రేమోన్మాది ఘాతుకం విద్యార్థిని గొంతు కోసి హత్య


2 లో

## యమునా నదిలో ఘోర ప్రమాదం.. 25 మంది జలసమాధి ?


2 లో

## ఈనెల 12న తెలంగాణ ఇంటర్ ఫలితాలు!


2 లో

## మహిళా ఉద్యోగుల రక్షణకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం


2 లో

# వాహనం సీజ్ చేసే రైట్ పోలీసులకు లేదు.

## హైకోర్టు కీలక ఆదేశాలు


2 లో

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): వాహనదారులకు ఊరటనిచ్చేలా తెలంగాణ హైకోర్టు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది. తనిఖీల్లో ఎవరైనా మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే, పోలీసులు వారి వాహనాన్ని సీజ్ చేయకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది.

# మంత్రులకు సీఎం సీరియస్ వార్నింగ్..

## కీలక సమాచారం ఎలా లీక్ అయ్యింది..?


2 లో

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశం ముగిసింది.. దాదాపు 3 గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలో.. కేంద్రానికి, ప్రధాని మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు.. కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది కేబినెట్.. అయితే, ఎజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత.. మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన సీఎం చంద్రబాబు.. కీలక సమాచారం లీక్ అవుతున్న అంశంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండాతో పాటు ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమైన వివరాలు ముందుగానే బయటకు ఎలా వస్తున్నాయంటూ మంత్రులను ప్రశ్నించారు. ఇకపై క్యాబినెట్ సమావేశానికి ముందే ఎజెండా లీకైతే సంబంధిత మంత్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టంగా హెచ్చరించారు సీఎం చంద్రబాబు. గతంలో ఇలాంటి లీకుల కారణంగా ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితి మళ్లీ రాకూడదని చెప్పారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# భారత్ అసాధారణ అణు విజయం



- రెండో దశలోకి భారత అణు ప్రణాళిక
- థోరియం వినియోగానికి దారి
- తక్కువ ఇంధనంతో ఎక్కువ ఉత్పత్తి
- రష్యా తర్వాత భారత్ లక్ష్యం
- అమెరికా, ఫ్రాన్స్ ప్రయత్నాలు విఫలం
- భవిష్యత్ విద్యుత్‌కు కీలక మార్గం
- 2047 లక్ష్యాలకు బలమైన అడుగు

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ప్రొటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ ఏప్రిల్ 6న తొలిసారిగా క్రిటికాలిటీని సాధించిన సంగతి తెలిసిందే. ఇది భారత పౌర అణు శక్తి ప్రయాణంలో కీలకమైన మలుపు కానుంది. క్రిటికాలిటీని సాధించడం ద్వారా మన సత్తా ఏంటో ప్రపంచానికి చాటామని.. ఇది భారతదేశం గర్వించదగ్గ సమయం అని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) సైతం భారత్‌ను అభినందించింది. 'ఈ రియాక్టర్ ఇతర రియాక్టర్ల కంటే తక్కువ ఇంధనాన్ని వాడుకుంటుంది. క్లోజ్‌డ్ ఫ్యుయల్ సైకిల్ దిశగా మార్గాన్ని సుగమం చేస్తుంది' అని ఐఈఏ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ప్రొటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం అంటే ఏమిటీ, ఇది ఎందుకు అంత ముఖ్యం? దీని వల్ల మన దేశానికి వచ్చే ప్రయోజనాలు ఏంటి? ఇప్పటి వరకూ ఈ అరుదైన విజయాన్ని ఏయే దేశాలు సాధించాయో చూద్దాం.

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో విద్యుత్, ఇంధన అవసరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. 2047 నాటికి భారత్‌లో విద్యుత్ డిమాండ్ 900 గిగావాట్లకు చేరుతుందని అంచనా. ప్రస్తుతం మనదేశ విద్యుత్ అవసరాల్లో చాలా వరకు థర్మల్ ప్లాంట్లు తీరుస్తున్నాయి. జలవిద్యుత్, సౌరవిద్యుత్, పవన్ విద్యుత్ లాంటి పునరుత్పాదక మార్గాలు ఉన్నప్పటికీ.. వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ శక్తి తక్కువ. పైగా వాటికి పరిమితులు ఉన్నాయి. భవిష్యత్తులో డిమాండ్‌కు సరిపడా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అణువిద్యుత్ కీలకంగా మారనుంది. అణు విద్యుత్ కేంద్రాలు చౌకగా, నిరంతరాయంగా, కాలుష్యం లేకుండా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. ఈ విషయాన్ని భారత అణుశక్తి పితామహుడైన హోమీ జహంగీర్ భాభా ఎప్పుడో గుర్తించారు.

**భారత్‌లో పుష్కలంగా థోరియం నిక్షేపాలు..**

భారత్‌లో విరివిగా లభించే థోరియం నిక్షేపాలను ఉపయోగించుకొని అణువిద్యుత్ ఉత్పత్తి చేయడం కోసం మూడంచెల అణుశక్తి వ్యూహానికి 1950ల్లోనే హోమీ భాభా రూపకల్పన చేశారు. ఆయన హఠాన్మరణం, ఆ తర్వాత ఎదురైనా అవాంతరాల వల్ల ఈ లక్ష్య సాధనలో ఆశించినంత వేగంగా ముందుకు వెళ్లలేకపోయాం. అయితే ఇన్నాళ్ల తర్వాత కల్పక్కంలో ప్రొటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్ట్ క్రిటికాలిటీ సాధించడం ద్వారా కీలక ముందడుగు పడింది.

ఇప్పటి వరకూ ప్రపంచ దేశాలు అణు విద్యుత్ ఉత్పత్తి కోసం రియాక్టర్లలో యురేనియం అనే మూలకాన్ని ఉపయోగిస్తున్నాయి. మన దేశంలో యురేనియం నిల్వలు చాలా తక్కువగా ఉండటంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. అయితే మనదేశంలో థోరియం నిల్వలు విరివిగా ఉన్నాయి. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ తీరాల్లో థోరియం పుష్కలంగా ఉంది. ప్రపంచంలోని థోరియం నిల్వల్లో సుమారు 25 శాతం మన దగ్గరే ఉన్నాయి. దీంతో ముందే చెప్పుకున్నట్లు థోరియంను ఉపయోగించి అణు విద్యుత్ ఉత్పత్తి చేయడానికి డాక్టర్ హోమీ జహంగీర్ బాబా ఓ వ్యూహాన్ని రూపొందించారు.

**మూడు దశల వ్యూహం ఇదే..**

మూడంచెల ఈ వ్యూహం ప్రకారం తొలి దశలో విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న సహజసిద్ధమైన యురేనియాన్ని సాధారణ ప్రెజరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్లలో మండించి విద్యుత్ ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తి (బైప్రొడక్ట్)గా ప్లుటోనియం-239 లభిస్తుంది.

మిగతాది 2 లో

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు


2 లో

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సంస్థలో పని చేస్తున్న వేలాది మంది కార్మికులు, ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 2.1 శాతం డీఏ (డియర్‌నెస్ అలవెన్స్) పెంచుతున్నట్లుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయంతో ఆర్టీసీలో పెండింగ్‌లో ఉన్న డీఏల ప్రక్రియ పూర్తిగా క్లియర్ అయినట్లయింది.

## ఫోన్ మాట్లాడుతూ టీచర్ రిలాక్స్ విద్యార్థితో వెట్టి చాకిరీ చేయిస్తూ !


2 లో

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): ప్రభుత్వ టీచర్లు రోజు రోజుకు దిగజారిపోతున్నారు. జీతాలు ఎక్కువగా వస్తోన్న నేపథ్యంలో పిల్లలకు చదువు చెప్పకుండా జల్సాలు చేస్తున్నారు కొంత మంది టీచర్లు. తరగతి గదుల్లోనే పర్సనల్ పనులు చేసుకుంటూ, విద్యార్థులను గాలికి వదిలేస్తున్నారు. మరి కొంతమంది టీచర్లు, ఏకంగా స్టూడెంట్స్ తో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు.

# నల్లగా ఉన్నాడని అతి కిరాతకంగా హత్య


2 లో

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): పెళ్లంటే కేవలం ఇద్దరు వ్యక్తుల కలయికే కాదు.. అది రెండు మనసుల అనుబంధం, జీవితాంతం తోడుంటామనే ఒక పవిత్రమైన ప్రమాణం. రంగు, రూపం, ధనిక, పేద అనే భేదాలకు అతీతంగా ఒకరినొకరు ఆత్మీయంగా స్వీకరించడమే దాంపత్యానికి అసలైన అర్థం. కానీ, ఈ రోజుల్లో బాహ్య సౌందర్యానికి ఇస్తున్న ప్రాముఖ్యత ఆత్మీయ అనుబంధాలకు లేకుండా పోతోంది. క్షణికావేశాలు, అక్రమ సంబంధాలు, స్వార్థంతో ఏకంగా కట్టుకున్నోడి ప్రాణాలు తీసే స్థాయికి దిగజారుతున్నారు కొందరు మహిళామణులు.

తాజాగా, మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో ఒక భార్య తన ప్రియుడితో కలిసి భర్తను కిరాతకంగా చంపించిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. వివరాల్లోకి వెళితే.. దేవకృష్ణ (28) సుగంధ ద్రవ్యాల వ్యాపారం చేస్తుంటాడు. ఏప్రిల్ 7న రాత్రి తన ఇంట్లోనే నిద్రిస్తుండగా దుండగులు అతడిపై దాడి చేసి అత్యంత కిరాతకంగా హత్య చేశారు. తొలుత ఈ ఘటనను ఓ దోపిడీగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది అతడి భార్య ప్రియాంక పురోహిత్ (25). దొంగలు ఇంట్లోకి చొరబడి తనను బంధించి, రూ.3.5 లక్షల విలువైన నగలు దోచుకెళ్లారని, అడ్డుకున్న తన భర్తను చంపేశారని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పోలీసుల దర్యాప్తులో ప్రియాంక మాటల్లో తేడాలు కనిపించాయి. ఆమె కాల్ డేటాను పరిశీలించగా, కమలేష్ పురోహిత్ అనే వ్యక్తితో ఆమెకు ఉన్న అక్రమ సంబంధం బయటపడింది. పోలీసులు గట్టిగా విచారించడంతో ఆమె అసలు విషయాన్ని అంగీకరించింది. భర్త దేవకృష్ణ నల్లగా ఉండటమే ఆమెకు నచ్చలేదు. 'నువ్వు చాలా నల్లగా ఉన్నావు.. నాకు అసలు తగవు. నా స్థాయికి తగ్గ మనిషివి కాదు' అంటూ నిత్యం ఇంట్లో అతడిని అవమానించేది

## బెంగాల్ ఎన్నికల్లో సంచలనం స్టింగ్ ఆపరేషన్ వీడియో కలకలం



2 లో

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం):పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ టీఎంసీ నేత, ప్రస్తుత ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ అధ్యక్షుడు హుమాయున్ కబీర్ కు సంబంధించిన ఓ స్టింగ్ ఆపరేషన్ వీడియో ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది. ఈ వీడియో వెలుగులోకి వచ్చిన వెంటనే, అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం ఆయన పార్టీతో ఉన్న పొత్తును రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 11-04-2026

## బెంగాల్ ఎన్నికల్లో సంచలనం.. స్టింగ్ ఆపరేషన్ వీడియో కలకలం


మొదటి పేజీ తరువాయి

ఇంతకీ ఆ వీడియోలో ఏముంది?

తృణమూల్ కాంగ్రెస్ విడుదల చేసిన ఈ వీడియోలో హుమాయున్ కబీర్ విస్తుపోయే వ్యాఖ్యలు చేశారు. బెంగాల్‌లో ముస్లిం ఓట్లను చీల్చడం ద్వారా మమతా బెనర్జీని ఓడించడానికి బీజేపీ నుంచి తనకు రూ.1,000 కోట్లు ఆఫర్ వచ్చిందని, ఇప్పటికే రూ.200 కోట్లు అడ్వాన్స్‌గా అందాయని ఆయన పేర్కొన్నట్లు వీడియోలో ఉంది. ప్రధాని కార్యాలయం ఆదేశాల మేరకు తాను సువేందు అధికారి, అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ వంటి నేతలతో టచ్‌లో ఉన్నానని ఆయన చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే, ముస్లింలను మోసం చేయడం చాలా సులభం అని ఆయన అన్నట్లుగా వీడియోలో ఉన్న మాటలు తీవ్ర దుమారం రేపాయి.పొత్తు రద్దు చేసుకున్న ఎంఐఎం: ఈ స్టింగ్ ఆపరేషన్ వీడియో బయటకు రాగానే ఏఐఎంఐఎం స్పందించింది. ముస్లింల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారితో కలిసి పనిచేయలేమని ఒవైసీ పార్టీ స్పష్టం చేసింది. 'హుమాయున్ కబీర్ వ్యాఖ్యలు ముస్లిం సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయి. బెంగాల్ ఎన్నికల్లో ఎంఐఎం ఇకపై ఒంటరిగానే పోటీ చేస్తుంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదు' అని ఎంఐఎం అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ ఆరోపణలను హుమాయున్ కబీర్ తీవ్రంగా ఖండించారు. ఈ వీడియో ఏఐ సాయంతో సృష్టించిన నకిలీ వీడియో అని ఆయన వాదిస్తున్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక టీఎంసీ నేతలు ఈ కుట్ర పన్నారని, వారిపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన హెచ్చరించారు.

## నల్లగా ఉన్నాడని అతి కిరాతకంగా హత్య

మొదటి పేజీ తరువాయి



మాస్టర్ ప్లాన్ భార్యదే..

ప్రియుడు కమలేష్‌తో కలిసి జీవించడానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన ప్రియాంక, అతడిని భర్తను ఎవరికీ అనుమానం రాకుండా హతమార్చాలని ప్లాన్ చేసింది. అనుకుందే తడవుగా కమలేష్ ద్వారా సురేంద్ర భాటి అనే వ్యక్తికి రూ.1 లక్ష సుపారీ ఇచ్చింది. అందులో రూ. 50 వేలు అడ్వాన్స్‌గా ముందే చెల్లించింది. హత్య జరిగిన రాత్రి కావాలనే ప్రియాంక ఇంటి తలుపులు తీసి పెట్టింది. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా సురేంద్ర లోపలికి వచ్చి దేవకృష్ణను పదునైన కత్తితో విచక్షణారహితంగా పొడిచి పరారయ్యాడు. దోపిడీ జరిగినట్లు నమ్మించడానికి ప్రియాంక ఇంట్లోని సామాన్లను చిందరవందర చేసింది. నగలను దాచిపెట్టి, తనను తాను బంధించుకుని కేకలు వేసింది.

## తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు తీపికబురు.. డిఏ పెంపుపై మంత్రి పొన్నం కీలక ప్రకటన

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు 2.1 శాతం గ్రోత్‌తో ప్రస్తుతం డీఏ 50.7 శాతం ఉండగా.. 52.8 శాతానికి పెగరనుంది. పెంచిన డీఏ ఈ క్యాలెండర్ సంవత్సరం నుంచి వర్తించనుంది. ఇక గడిచిన మూడు నెలల బకాయిలను రాబోయే 3 నెలల్లో ఒక్కో నెల సప్లిమెంటరీ బిల్లుల ద్వారా ప్రభుత్వం చెల్లించనుంది.

సంస్థపై రూ.2.82 కోట్ల అదనపు భారం..

తాజా డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా రూ.2.82 కోట్ల అదనపు భారం పడనుంది. గతంలో జూలై 2025లో ప్రభుత్వం 2.1 శాతం డీఏను పెంచి 48.6 శాతం నుంచి 50.7 శాతానికి చేర్చిన విషయం తెలిసిందే. మే 2024లో ఆర్పీఎస్–2017 అమలు చేసిన తర్వాత, తాజా నిర్ణయంతో ఉద్యోగులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలేవీ పెండింగ్‌లో లేవని మంత్రి స్పష్టం చేశారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలనలో ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యత అని అన్నారు. కారుణ్య నియామకాలు, తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం, కొత్త బస్సుల కొనుగోలు వంటి అనేక కార్యక్రమాలతో సంస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. లైఫ్ లైన్‌గా ఉన్న ఆర్టీసీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డీఏను ప్రకటించడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

## మంత్రులకు సీఎం సీరియస్ వార్నింగ్.. కీలక సమాచారం ఎలా లీక్ అయ్యింది..?

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా, ప్రభుత్వ పథకాల అమలుపై కూడా సీఎం మంత్రులకు పలు సూచనలు చేశారు. 'జలధార' పథకం గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పాస్‌బుక్స్ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు, సంబంధిత మంత్రులు నెలకు కనీసం నాలుగు సార్లు ప్రాంతాల వారీగా పర్యటించాలని ఆదేశించారు. 'సూర్య ఘర్' పథకంపై మరింత దృష్టి పెట్టాలని, వచ్చే ఏడాదితో ముగియనున్న లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రులకు నిర్దేశించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. ఇక, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఏపీ కేబినెట్‌లో లీకుల అంశంపై సీఎం చంద్రబాబు గట్టి హెచ్చరిక జారీ చేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల అమలుపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

## వాహనం సీజ్ చేసే రైట్ పోలీసులకు లేదు.. హైకోర్టు కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికినంత మాత్రాన మోటారు వాహనాల చట్టం కింద వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు లేదని కోర్టు తేల్చి చెప్పింది. వాహనం నడుపుతున్న వ్యక్తి మద్యం తాగి ఉన్నట్లు నిర్ధారణ అయితే, ఆ సమయంలో అతనితో పాటు ఉన్న మద్యం తాగని స్నేహితులకు లేదా బంధువులకు వాహనాన్ని అప్పగించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ స్పాట్‌లో ఎవరూ లేని పక్షంలో సదరు వ్యక్తికి సంబంధించిన బంధువులు లేదా స్నేహితులకు ఫోన్ చేసి అక్కడికి పిలిపించి వాహనాన్ని వారికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని చెప్పింది. నిబంధనల ప్రకారం డ్రైవర్‌పై చలానా వేయడం లేదా చట్టపరమైన చర్యలు తీసుకోవడం చేయాలి తప్ప, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించకూడదని ధర్మాసనం పోలీసులకు సూచించింది.

ఎందుకు ఈ నిర్ణయం..?

చాలా సందర్భాల్లో పోలీసులు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనం సీజ్ చేయడం వల్ల ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కంటే ఎక్కువ శిక్ష అనుభవిస్తున్నారనే వాదనల నేపథ్యంలో హైకోర్టు ఈ స్పష్టత ఇచ్చింది. రోడ్డుపై వాహనాలను నిలిపివేసి ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని, చట్టం పరిధిలో ఉన్న అధికారాలను మాత్రమే వినియోగించుకోవాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఒకవేళ ఎవరూ వాహనం తీసుకెళ్లడానికి రాకపోతే మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ఫోన్ మాట్లాడుతూ టీచర్ రిలాక్స్ విద్యార్థితో వెట్టి చాకిరీ చేయిస్తూ !

మొదటి పేజీ తరువాయి

ఇటీవల కాలంలోనే ఉత్తరప్రదేశ్ లో విద్యార్థులతో స్కూల్ ప్రిన్సిపాల్ మసాజ్ చేయించుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇది మరువక ముందే మరో దారుణమైన సంఘటన తెరపైకి వచ్చింది.

పిల్లలకు పాఠాలు చెప్పకుండా, ఫోన్ మాట్లాడుతూ రిలాక్స్ అయింది ఓ టీచర్. ఈ క్రమంలో ఓ విద్యార్థి విసనకర్రతో గాలి విసురుతూ కనిపించాడు. ఈ ఘటన మధ్యప్రదేశ్ లోని సింగ్రౌలి జిల్లాలో ఉన్న ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. ఇక లేడీ టీచర్ బాగోతం మొత్తం వైరల్ గా మారింది. ఇక సంఘటనపై నెటిజెన్స్ సీరియస్ అవుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అయిన తరుణంలో ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. ఆ లేడీ టీచర్ పై వేటు వేసి, విచారణ ప్రారంభించారు.

## అవినీతి ఆరోపణలు...అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): అలహాబాద్ హైకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపినట్లు సమాచారం. గతేడాది ఆయన నివాసంలో జరిగిన భారీ నగదు రికవరీ ఉదంతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ ఘటన జరిగిన ఏడాది తర్వాత ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం న్యాయవ్యవస్థలో ప్రాధాన్యత సంతరించుకుంది.

కాగా, సుమారు ఏడాది క్రితం జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నిర్వహించిన సోదాల్లో భారీ మొత్తంలో లెక్కలోకి రాని నగదు లభ్యమైందని ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కొలీజియం, ఉన్నత స్థాయి దర్యాప్తు సంస్థలు నిశితంగా పరిశీలన జరిపాయి. అప్పటి నుంచి ఆయన విధులకు సంబంధించి కొంత అనిశ్చితి నెలకొంది. రాజీనామాకు గల ఖచ్చితమైన కారణాలను ఆయన బహిర్గతం చేయనప్పటికీ, గతేడాది నాటి అవినీతి ఆరోపణలు, దర్యాప్తు ఒత్తిళ్లే ఇందుకు ప్రధాన కారణమని న్యాయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ఉన్నత న్యాయస్థానాల్లో పనిచేసే న్యాయమూర్తులపై ఇటువంటి ఆరోపణలు రావడం, తదనంతర పరిణామాల్లో వారు రాజీనామా చేయడం న్యాయవ్యవస్థ పారదర్శకతపై చర్చకు దారితీస్తోంది. జస్టిస్ యశ్వంత్ వర్మ తన సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక తీర్పులు ఇచ్చినప్పటికీ, ఈ నగదు వివాదం ఆయన పదవీకాలం చివరిలో మాయనిమచ్చగా మిగిలిపోయింది.

## మోనాలిసా పెళ్లిలో ఊహించని ట్విస్ట్ భర్తపై పోక్సో కేసు నమోదు!

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): గత ఏడాది కుంభమేళాలో పూసలు అమ్ముకుంటూ తన అందంతో సోషల్ మీడియాను షేక్ చేసిన మోనాలిసా పేరు ఇప్పుడు మరోసారి మారుమోగిపోతోంది. ఓవర్ నైట్ స్టార్‌గా మారిన ఈమె, ఇటీవల తన ప్రియుడు ఫర్మాన్ ఖాన్ను ప్రేమ వివాహం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. కేరళలోని పూవార్‌లోని ఒక ఆలయంలో వీరి పెళ్లి జరిగినప్పటి నుంచి ఏదో ఒక వివాదం ఈ జంటను వెంటాడుతూనే ఉంది. తాజాగా ఈ వ్యవహారం పోలీస్ కేసు వరకు వెళ్లడం సంచలనంగా మారింది. మోనాలిసా పెళ్లిపై మొదటి నుంచీ వివాదాలు చుట్టుముట్టాయి. వీరి వివాహాన్ని 'లవ్ జిహాద్' అని దర్శకుడు సనోజ్ మిశ్రా విమర్శించగా, మోనాలిసా ఆయనపైనే లైంగిక దాడి ఆరోపణలు చేసి అందరినీ షాక్‌కు గురిచేసింది. అయితే, ఈ గొడవలు సర్దుమణిగాయి అనుకుంటున్న సమయంలో మోనాలిసా మైనర్ అనే విషయం వెలుగులోకి వచ్చింది.

నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ జరిపిన విచారణలో పెళ్లి సమయానికి ఆమె వయసు తక్కువగా ఉందని తేలడంతో, ఫర్మాన్ ఖాన్‌పై పోక్సో కేసు నమోదైనట్లు సమాచారం. ఒక సామాన్య పూసలు అమ్ముకునే అమ్మాయి స్టార్‌గా మారడం, ఆపై మతం మార్చుకుని పెళ్లి చేసుకోవడం.. ఇప్పుడు మైనర్ కావడంతో భర్త జైలుకు వెళ్లే పరిస్థితి రావడం ఇవన్నీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ అవుతుండటంతో.. ప్రస్తుతం సోషల్ మీడియాలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మోనాలిసా నిజంగానే మైనరా? లేక ఇదంతా కుట్రలో భాగమా? అని నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ఏది ఏమైనా, కుంభమేళాలో మెరిసిన ఈ పూసల సుందరి జీవితం ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతోంది.

## రైతు భరోసాపై కీలక అప్డేట్

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. రైతు భరోసా రెండో విడత సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసినట్టు సమాచారం. ఏప్రిల్ 22 లోపు రైతు భరోసా సాయాన్ని రైతులకు అందించేందుకు ప్రభుత్వం కసరత్తులు చేస్తోందని అధికారులు చెబుతున్నారు. కాగా ఈ విడతలో 5 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు నగదు జమ చేయనున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు మూడో విడత సాయాన్ని ఈనెలాఖరులోగా రైతుల అకౌంట్లలో జమ చేయనున్నట్టు సమాచారం. రైతు భరోసా మొదటి విడత సాయాన్ని మార్చి 23న ఒక ఎకరం భూమి ఉన్న రైతులకు రూ.6 వేల చొప్పున అందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రైతు భరోసా రెండవ, మూడవ విడత సాయాన్ని ఏప్రిల్ నెల చివరి వారం వరకు అందించడానికి సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు అధికారులు అంటున్నారు. ఈమేరకు ఏర్పాట్లు జరుగుతున్నట్టు పేర్కొన్నారు.

## యమునా నదిలో ఘోర ప్రమాదం.. 25 మంది జలసమాధి ?



న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మధురా జిల్లాలోని బృందావన్‌లో భారీ పడవ ప్రమాదం సంభవించింది. యమునా నదిలోని కేసీ ఘాట్ సమీపంలో యాత్రికులు, స్థానికులతో వెళ్తున్న ఒక పడవ.. నదిపై ఉన్న తాత్కాలిక వంతెనను బలంగా ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో పడవలో సుమారు 25 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక మత్స్యకారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఇప్పటివరకు ఒకరిని సురక్షితంగా బయటకు తీయగా, మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా యంత్రాంగం.. గజ ఈతగాళ్లతో సహాయక చర్యలను వేగవంతం చేసింది. గల్లంతైన వారిలో ఎక్కువ మంది ఇతర ప్రాంతాల నుండి వచ్చిన యాత్రికులే ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రమాదం జరిగిన సమయంలో పడవలో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉన్నారా లేదా కేవలం వంతెనను ఢీకొనడం వల్లే ప్రమాదం జరిగిందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. యమునా నదిలో ప్రవాహం ఎక్కువగా ఉండటం, తాత్కాలిక వంతెన అడ్డుగా రావడంతో పడవ అదుపు తప్పి ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాద వార్త తెలియగానే ఘాట్ వద్దకు భారీగా జనం చేరుకున్నారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని, ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహాయం కూడా కోరినట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదంలో ఎంతమంది సేఫ్ గా ఉన్నారన్నదానిపై స్పష్టత రావలసి ఉంది. ఇప్పటి వరకూ ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు.

## కడపలో ప్రేమోన్మాది ఘాతుకం విద్యార్థిని గొంతు కోసి హత్య

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): కడప జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మైదుకూరు సమీపంలోని ఖాజీపేట అగ్రహారంలో కీర్తన అనే విద్యార్థిని హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రేమోన్మాది దాడిగా భావిస్తున్న ఈ ఘటన ప్రజలను షాక్‌కు గురిచేసింది. పోలీసులు చెబుతున్న సమాచారం ప్రకారం, కీర్తనపై ఒక వ్యక్తి కత్తితో దాడి చేసి గొంతు కోసినట్లు అనుమానిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం కడపకు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే ఆమె మృతి చెందినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనకు సంబంధించి ఆంజనేయకొట్టాలు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన అనంతరం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రేమ వ్యవహారం నేపథ్యంలో ఈ దారుణం జరిగినట్టు స్థానికులు భావిస్తున్నారు. అయితే, అసలు కారణాలు ఏమిటన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. శిక్షలు పడుతున్నా.. ఇలాంటి ఘటనలు ఆందోళన కలిగిస్తూనే ఉన్నాయి.

## భారత్ అసాధారణ అణు విజయం

మొదటి పేజీ తరువాయి

రెండో దశలో.. ఇలా వచ్చిన ప్లుటోనియంను ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లలో ఇంధనంగా ఉపయోగించి.. రియాక్టర్ కోర్ చుట్టూ థోరియం-232 పొరలను ఉంచుతారు. ప్లుటోనియం విచ్ఛిత్తి చెందినప్పుడు వెలువడే న్యూట్రాన్లను థోరియం గ్రహిస్తుంది. ఈ ప్రక్రియలో థోరియం కాస్తా యురేనియం-233గా మారుతుంది.

ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్‌లో తయారైన యురేనియం-233, థోరియం నిల్వలను మూడో దశలో ఇంధనంగా వాడతారు. ఈ దశలో యురేనియం మండుతూ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. అదే సమయంలో థోరియం మళ్లీ కొత్తగా యురేనియంగా మారుతుంది. ఈ ప్రక్రియ ద్వారా నిరంతరాయంగా, అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు.

కీలకమైన రెండో దశలోకి అడుగుపెట్టిన భారత్

కల్పక్కంలోని ప్రొటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించడం ద్వారా.. భారత్ రెండో దశలోకి విజయవంతంగా అడుగుపెట్టింది. క్రిటికాలిటీ అంటే.. ఒక రియాక్టర్ బయటి నుంచి ఎలాంటి సహాయం లేకుండానే, న్యూక్లియర్ చైన్ రియాక్షన్ ద్వారా నిరంతరాయంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే స్థితికి చేరడం. ఈ ప్రక్రియలో మనం ఖర్చు చేసే ఇంధనం కంటే.. ఉత్పత్తి అయ్యే ఇంధనం ఎక్కువగా ఉంటుంది. సులువుగా అర్థమయ్యేలా చెప్పాలంటే సాధారణ రియాక్టర్లు ఇంధనాన్ని మండిస్తే.. ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లు మండించిన ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తాయి.

అయితే ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లలో న్యూట్రాన్లు అత్యంత వేగంతో ప్రయాణిస్తాయి. దీంతో మాడరేటర్లను ఉపయోగించి వీటి వేగాన్ని తగ్గిస్తారు. కంట్రోల్ రాడ్లను ఉపయోగించి న్యూట్రాన్ల సంఖ్యను తగ్గిస్తారు. న్యూట్రాన్ల వేగం వల్ల పుట్టే విపరీతమైన వేడిని తగ్గించడానికి ఈ రియాక్టర్లలో నీటికి బదులు ద్రవ సోడియంను కూలెంట్‌గా ఉపయోగిస్తారు. కానీ ఇది గాలితో లేదా నీటితో కలిసినా మండుతుంది. అందుకే వీటి నిర్వహణ కష్టంతో కూడుకున్నది.

రష్యా తర్వాత భారత్..

ఈ టెక్నాలజీ ద్వారా అణువిద్యుత్ ఉత్పత్తి చేయడం కోసం ఇప్పటి వరకూ అమెరికా, ఫ్రాన్స్, జపాన్ తదితర దేశాలు లక్షల కోట్లు ఖర్చు చేశాయి. కానీ విజయం సాధించలేక పోయాయి. ప్రపంచం మొత్తం మీదా వాణిజ్య స్థాయిలో ఫాస్ట్ బ్రీడర్ రియక్టర్లను విజయవంతంగా నడుపుతోన్న ఏకైక దేశం రష్యా. త్వరలోనే మనం కూడా మాస్కో సరసన చేరబోతున్నాం.

క్రిటికాలిటీని సాధించడం ద్వారా కల్పకంలోని రియాక్టర్లు తాము వినియోగించుకునే అణు ఇంధనం కంటే ఎక్కువ ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఇందుకోసం రియాక్టర్లలో మిక్స్‌డ్ ఆక్సైడ్ ఫ్యుయల్ లేదా ఎంఓఎక్స్ ఫ్యుయల్‌ను, లిక్విడ్ సోడియంను కూలెంట్‌గా ఉపయోగిస్తారు. ఈ ఏడాది చివర్లో వాణిజ్య అవసరాలకు ఉత్పత్తి ప్రారంభించడానికి ముందు ఇంకా కొన్ని పరీక్షలు నిర్వహిస్తారు. ఇవన్నీ విజయవంతమైతే రష్యా తర్వాత ఈ తరహాలో అణు విద్యుత్ ఉత్పత్తి చేసే రెండో దేశంగా భారత్ నిలవనుంది.


అమెరికా, ఫ్రాన్స్, జపాన్ ఫెయిల్..

ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్లను తయారు చేయడానికి అమెరికా ఎప్పుడో ప్రయత్నించింది. 1960ల్లోనే డెట్రాయిట్ సమీపంలో ఫెర్మి 1 రియాక్టర్‌ను అమెరికా నిర్మించింది. కానీ 1966లో లూస్ ప్లేట్ కూలెంట్ సరఫరాను అడ్డుకోవడంతో రియాక్టర్ దెబ్బతింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌ను పక్కనపెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత బిగ్గర్ క్లించ్ రివర్ బ్రీడర్ రియాక్టర్ కోసం అమెరికా ప్లాన్ చేసింది. కానీ ఖర్చు ఎక్కువ కావడం, సాంకేతిక సమస్యలు, సోడియం కూలెంట్‌కు సంబంధించి భద్రతాపరమైన సమస్యలతో 1983లో ఈ ప్రాజెక్టును రద్దు చేశారు.

## ఈనెల 12న తెలంగాణ ఇంటర్ ఫలితాలు!

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఫలితాల సందడి మొదలైంది. ఏప్రిల్ 12న (ఆదివారం) ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన ఇంటర్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9 లక్షలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. కాగా, తొలుత ఏప్రిల్ 11న ఫలితాలు రావచ్చని భావించినప్పటికీ, తుది ఏర్పాట్ల నేపథ్యంలో ఏప్రిల్ 12న ఫలితాలను ప్రకటించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఫలితాలు విడుదలైన వెంటనే విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్‌సైట్ల(tgbie.cgg.gov.in)తో పాటు మొబైల్ యాప్స్ ద్వారా తమ మార్కులను తెలుసుకోవచ్చు. ఫలితాల్లో ఏదైనా తేడా ఉంటే రీ-కౌంటింగ్ లేదా రీ-వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు బోర్డు ప్రత్యేకంగా గడువు ఇవ్వనుంది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 1 నుంచి జూనియర్ కళాశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఈసారి రికార్డు స్థాయిలో వేగంగా ఫలితాలను వెల్లడిస్తుండటం విశేషం.

## మహిళా ఉద్యోగుల రక్షణకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Establishment - General Administration Department - Sexual Harassment of Women at Work Place (Prevention, Prohibition and Redressal) Act, 2013 - Constitution of Internal Complaints Committee for redressal of Complaints/Grievances made by the Women Employees of General Administration Department – Orders – Issued.

GENERAL ADMINISTRATION (OP-I) DEPARTMENT

G.O.Rt.No. 451 Dated: 09-04-2026

Read the following

1. The Sexual Harassment of Women At Workplace (Prevention, Prohibition and Redressal) Act, 2013.
2. U.O.Note No: 2049/Prog.1/1/2023, Department for Women, Children, Disabled and Senior Citizens (Prog-I) Dated: 20.09.2023.

*****

ORDER:

In the U.O.Note 2nd read above, the Department of Women, Children, Disabled and Senior Citizens (Prog. II) have informed that the Hon'ble Supreme Court of India in its orders dt:12.05.2023 in civil appeal No.2482 of 2014 has issued certain directions regarding implementation of POSH Act, 2013. Accordingly, the WCD&SC Department have requested all the departments of Secretariat to constitute Internal Complaints Committee for redressal of complaints /grievances made by women at the workplace.

2. Government hereby constitutes an Internal Complaints Committee for redressal of complaints/ grievances made by women employees in General Administration Department, Dr.B.R.Ambedkar Telangana Secretariat, Hyderabad with the following members:

| Sl.No | Name of the Officer & Designation | Designation |
|---|---|---|
| 1. | Smt. V. D. Sudha Rani, Joint Secretary to Government. | Presiding Officer |
| 2. | Smt. G. Sailaja, Assistant Secretary to Government. | Member |
| 3. | Smt. T. Lakshmi Prasanna, Section Officer. | Member |
| 4. | Smt. Aisha Tabassum, Assistant Section Officer. | Member |

3. The Internal Complaints Committee shall receive complaints regarding sexual harassment of women employees in workplace and enquire in the matter and prepare a detailed enquiry report.

4. The said committee shall furnish the detailed reports on sexual harassment of working women in the Department to the Secretary to Government for initiating necessary disciplinary action as per rules in force.

5. The Committee shall follow the instructions/guidelines issued by the Government from time to time in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

న్యూస్ డెస్క్, 10 ఏప్రిల్ (ఇది కద నిజం): మహిళా ఉద్యోగుల రక్షణకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (POSH Act-2013) అమలులో భాగంగా.. తెలంగాణ సచివాలయ సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ)లో అంతర్గత ఫిర్యాదుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 9న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వి.డి. సుధారాణి (ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి), సభ్యులుగా జి. శైలజ (సహాయ కార్యదర్శి), టి. లక్ష్మీ ప్రసన్న (సెక్షన్ ఆఫీసర్), ఆయేషా తబస్సుమ్ (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్)లను సైతం నియమించారు.

కమిటీ ప్రధాన విధులు..

జీఏడీలో పనిచేసే మహిళా ఉద్యోగుల నుంచి వచ్చే లైంగిక వేధింపుల ఫిర్యాదులను ఈ కమిటీ స్వీకరిస్తుంది. వాటిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తదుపరి క్రమశిక్షణా చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను అందజేస్తుంది.

# ఉపాధ్యాయుల నివాస ప్రాంతాల్లోనే జనగణన విధులు కేటాయించాలి: తపస్ డిమాండ్

**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ )రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ**





ఇది కద నిజం, రాజేంద్రనగర్ :తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాజేంద్రనగర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై అధికారులకు వినతి పత్రం సమర్పించారు. 2026 మే నెలలో ప్రారంభం కానున్న మొదటి విడత జనగణన విధుల్లో భాగంగా, రాజేంద్రనగర్ మండల పరిధిలోని ఉపాధ్యాయులకు వారు పనిచేసే పాఠశాల ప్రాంతాల్లో లేదా వారి నివాసాలకు సమీపంలోనే డ్యూటీలు కేటాయించాలని కోరారు. ఈ మేరకు తపస్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ బృందం GHMC అత్తాపూర్ సర్కిల్ కమిషనర్ మల్లయ్యను, రాజేంద్రనగర్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ శివకుమార్‌ను కలిసి విన్నవించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, ఉపాధ్యాయులకు అనుకూలమైన ప్రాంతాల్లోనే విధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ చంద్రశేఖర్



ఇది కద నిజం, పిట్లం: కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎస్సైకి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణే తమ ప్రథమ కర్తవ్యమని, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా చూడాలని ఆయన కోరారు. సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో పోలీసుల పాత్ర కీలకమని, నూతన ఎస్సై సేవలు గ్రామాభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అవేజ్ బేగ్, సీనియర్ నాయకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# పిట్లం పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైకి సన్మానం




ఇది కద నిజం ,పిట్లం, ఏప్రిల్ 10:కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులును పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు లైవ్ లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రోత్ రవీందర్ నాయక్ ఎస్సైని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రాంపూర్ మాజీ ఎంపీటీసీ, లైవ్ లంబాడీల పిట్లం మండల అధ్యక్షులు నానవత్ శ్రావణ్ కూడా ఎస్సైని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తీసుకునే ప్రతి నిర్ణయానికి, చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాన్సువాడ డివిజన్‌లో ఆర్టిషన్ విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె




ఇది కద నిజం :బాన్సువాడ, ఏప్రిల్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ డివిజన్ ఎన్పీడీసీఎల్ (ట్రాన్స్‌కో) విద్యుత్ కార్యాలయం ఎదుట ఆర్టిషన్ విద్యుత్ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిషన్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే సేవా భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ (రెగ్యులరైజేషన్)తో పాటు 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేయాలని వారు గట్టిగా కోరారు. తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని, ఈ సమ్మెను ఇలాగే కొనసాగిస్తామని ఉద్యోగ నేతలు స్పష్టం చేశారు.

# కుక్కునూరులో ఘనంగా ఎంపీ పుట్టా మహేష్ జన్మదిన వేడుకలు




ఇది కద నిజం, కుక్కునూరు: ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కుక్కునూరు మండలంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరిపారు.

కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద కార్యక్రమం జరిగింది. ముందుగా పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవలో ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు.

కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎంపీ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా కుక్కునూరు మండలంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, పార్టీ కార్యకర్తల్లో ఐక్యతను మరింత బలపరిచాయి

# పిట్లం భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ శిబిరం నిర్వహణ




ఇది కద నిజం ,పిట్లం, ఏప్రిల్ 10: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం ప్రత్యేక అవసరాల పిల్లల కోసం ఫిజియోథెరపీ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి డాక్టర్ వి. సారిక విచ్చేసి, పిల్లల శారీరక స్థితిగతులను పరిశీలించి వారికి అవసరమైన చికిత్సలు మరియు వ్యాయామాల పట్ల తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ దేవిసింగ్ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాల పిల్లల ఆరోగ్య సంరక్షణలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని, తల్లిదండ్రులు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏ సంతోష్ రెడ్డి, ప్రమోద్ కుమార్, ఐఈఆర్పీ ఎం. కమల్ కిషోర్ పాల్గొని పిల్లలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. భవిత సెంటర్‌లోని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో అడ్వకేట్ శ్రీ కృష్ణయ్య జన్మదిన వేడుకలు




ఇది కద నిజం,హైదరాబాద్: వెంకట సాయి నగర్ కాలనీలో లీగల్ అడ్వైజర్‌గా విశేష సేవలందిస్తున్న అడ్వకేట్ శ్రీ కృష్ణయ్య జన్మదిన వేడుకలు కాలనీలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాలనీ గౌరవాధ్యక్షులు రమేష్ గౌడ్, అధ్యక్షులు విజయేందర్ రెడ్డి మరియు గౌరవ సభ్యులు సంజీవ, గోపాల్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కాలనీ కార్యవర్గ సభ్యులు ఆర్. గోవింద్, అశోక్, కొల్లా నవీన్ కుమార్, నరసింహ గౌడ్, సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, ఎనకపల్లి రామకృష్ణ, రమేష్ శెట్టి, విజయమండ్ల శివ శంకర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కాలనీ అభివృద్ధి కోసం మరియు చట్టపరమైన అంశాలలో శ్రీ కృష్ణయ్య అందిస్తున్న తోడ్పాటును ఈ సందర్భంగా పలువురు సభ్యులు ప్రశంసించారు. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు హాజరైన ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో అత్యంత ఉత్సాహంగా ముగిసింది.

# అగ్ని ప్రమాదం ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



నల్గొండ (ఇది కద నిజం) : నల్గొండ జిల్లా, చిట్యాల మండలం వెలిమినేడు సమీపంలోని నాస్ ఫార్మసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ లో సంభవించిన అగ్ని ప్రమాదం పై పూర్తి విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అధికారులను ఆదేశించారు... జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం తో కలిసి ప్రమాదం సంభవించిన నాస్ ఫార్మాస్యూటికల్ లేబరేటరీని విప్ వీరేశం తనిఖీ చేశారు .. .అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకోని, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిచీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖ, స్థానిక తహసిల్దారు, ఎంపీడీవోలు ప్రమాద సంఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలనీ ఆదేశించారు. ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామనీ అన్నారు .

# అధిక వసూళ్లపై జనసేన యువనేత హెచ్చరిక



ఇది కద నిజం, వేలేరుపాడు: రుద్రంకోట -- కూనవరం గ్రామ పంచాయతీల మధ్య 2026--27 సంవత్సరానికి సంబంధించిన రుద్రంకోట ఫెర్రీ పాయింట్ హక్కులు రూ. 89,30,000లకు కరాటం రాజమ్మ అనే మహిళ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రుద్రంకోట జనసేన నాయకులు క్రాంతికుమార్ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫెర్రీ చార్జీల వసూళ్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రయాణికుడి నుంచి కేవలం రూ.50 మాత్రమే వసూలు చేయాలని, అలాగే వాహనాలు, పశువులకు సంబంధించిన చార్జీలు కూడా ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే పరిమితం కావాలని అన్నారు. ఫెర్రీ పాయింట్ వద్ద స్పష్టమైన ధరల పట్టికను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అమాయక గిరిజనుల వద్ద అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిరోజూ సంబంధిత అధికారులు పర్యవేక్షణ నిర్వహించి ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని, కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించాలని ఫెర్రీ కాంట్రాక్టర్‌కు సూచించారు.

# బిక్కనూర్‌లో విద్యార్థులకు పోలీసుల అవగాహన కార్యక్రమం



ఇది కద నిజం ,బిక్కనూర్, ఏప్రిల్ 10: కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండల కేంద్రంలోని ఎస్.వి. ఫంక్షన్ హాల్లో శుక్రవారం జిల్లా పోలీస్ అధికారి ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బిక్కనూర్ పోలీస్ అధికారి ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, బైక్‌లపై ముగ్గురు ప్రయాణించడం వంటివి ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేయాలని, మహిళల రక్షణ కోసం ప్రత్యేక బృందం 8712686094 నంబరులో అందుబాటులో ఉంటుందని వివరించారు. పోలీసు కళాబృందం తమ పాటలు, మాటల ద్వారా విద్యార్థులను ఆకట్టుకుంటూ సామాజిక అంశాలపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెరైటీ గా నిరసన తెలిపిన ఏబీవీపీ



నల్లగొండ (ఇది కద నిజం) : పెండింగ్‌లో ఉన్న 9000 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ నగరంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నలగొండ నగర సంయుక్త కార్యదర్శి బత్తుల శివ చరణ్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఇకనైనా విద్యా రంగం పై దృష్టి పెట్టి విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.. స్కాలర్షిప్‌లు ఇవ్వలేని ప్రభుత్వంకు విద్య గురించి మాట్లాడే అర్హత లేదనీ, . వేల కోట్ల బకాయిలను నిలిపివేయడం వల్ల చాక్ మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అవేద్మన వ్యక్తం చేశారు.. ఇదంత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ పథకాన్ని ఆపేసే కుట్రలో భాగమేనని ఆరోపిస్తూ, ప్రభుత్వం స్పందించక పోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.. అవసరమైతే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని ఘాటుగా హెచ్చరించారు.

# భారతీయ వైద్య విధానాలే మేలు



నల్లగొండ (ఇది కద నిజం): ఆయుర్వేద, యునాని, హోమియోపతి పై ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రజలు సహజ వైద్య విధానాల వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో హోమియోపతి డే సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద, యునాని, హోమియోపతి విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హోమియోపతి పితామహుడు డాక్టర్ సామ్యూల్ హానీమన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... సైడ్ ఎఫెక్ట్స్ లేని ఆయుర్వేద, యునాని, హోమియోపతి వైద్య విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యార్థులు నిత్యం వ్యాయామం, యోగా, జిమ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు.

# సినిమా న్యూస్

## నా తండ్రి వల్లే మగవాళ్లంటే అసహ్యం పెరిగింది



బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని తన వ్యక్తిగత జీవితం గురించి సంచలన విషయాలను పంచుకున్నారు. తెరపై గ్లామరస్‌గా కనిపించే ఆమె జీవితం వెనుక ఎంతో మానసిక వేదన ఉందని ఈ ఇంటర్వ్యూ ద్వారా తెలిసింది. ముఖ్యంగా తన చిన్నతనంలో తండ్రి వదిలేసి వెళ్లడం తనపై ఎలాంటి ప్రభావం చూపిందో ఆమె ఎమోషనల్‌గా వివరించారు. చిన్నప్పుడు తాను షకీరా, జెన్నిఫర్ లోపెజ్ వంటి సెలబ్రిటీలను చూసి స్ఫూర్తి పొందేదాన్నని, కానీ ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే తన తల్లి అంతకంటే గొప్ప స్ఫూర్తి అని నోరా అన్నారు. “మా అమ్మ ఒక సింగిల్ మదర్. తమ్ముడిని, నన్ను పెంచడానికి ఆమె పడరాని పాట్లు పడింది. మమ్మల్ని ఉత్తమంగా పెంచడం కోసం ఆమె ఎన్నో ఉద్యోగాలు చేస్తూ కష్టపడింది. నిజమైన స్ఫూర్తి మన చుట్టూ ఉన్న వ్యక్తుల నుంచే వస్తుందని నాకు అర్థమైంది” అని చెప్పుకొచ్చారు. సింగిల్ మదర్ పెంచడం వల్ల పురుషులతో తన సంబంధాలు ఎలా ఉన్నాయని యాంకర్ అడిగిన ప్రశ్నకు నోరా స్పందిస్తూ.. “నాకు నా తండ్రితో సమస్యలు ఉన్నాయి” అని నిజాయితీగా ఒప్పుకున్నారు.

తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న తర్వాత, తండ్రి చాలా కాలం పాటు కనిపించకుండా పోవడంతో పురుషుల పట్ల అసహ్యం పెంచుకున్నట్లు తెలిపారు. ఆడపిల్లలు అలాంటి వాతావరణంలో పెరిగినప్పుడు, పురుషులు మహిళలను చూసే విధానంపై వ్యతిరేకత ఏర్పడుతుందని ఆమె అన్నారు. తండ్రి తనను వదిలేసి వెళ్లడం వల్ల తనలో భయం పెరిగిపోయిందని నోరా వెల్లడించారు. “ఒకవేళ ఎవరితోనైనా రిలేషన్ వర్కవుట్ కాకపోతే, వారు నన్ను వదిలేసి వెళ్తారనే నిజాన్ని నేను త్వరగా జీర్ణించుకోలేను. బ్రేకప్ నుంచి బయటపడటం నాకు చాలా కష్టం. గతంలో నాకు సరిపడని వ్యక్తులతో ప్రేమలో ఉన్నప్పటికీ, వారు నన్ను వదిలేస్తారనే భయం వల్ల నేను రిలేషన్ నుంచి త్వరగా బయటకు రాలేకపోయాను. ఇదంతా నా తండ్రి వల్ల నాలో కలిగిన మానసిక వేదన. అది నా తప్పు కాదు, కానీ నాపై ప్రభావం పడింది” అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాను ఆ మానసిక సమస్యల నుంచి బయటపడటానికి ప్రయత్నిస్తున్నట్లు నోరా స్పష్టం చేశారు.

## ‘జననాయగన్’ మూవీ సీన్లు లీక్!

కోలీవుడ్ స్టార్ హీరో, రాజకీయ నాయకుడు దళపతి విజయ్ నటిస్తున్న చివరి చిత్రం ‘జననాయగన్’ చుట్టూ వివాదాలు ముసురుకుంటున్నాయి. ఓ వైపు ఆయన ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండగా, మరోవైపు ఆయన చివరి సినిమాకు సంబంధించి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే సెన్సార్ సమస్యల వల్ల వాయిదా పడుతూ వస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా.. ఐదు నిమిషాల సీన్‌తో పాటు ఓ పాట లీక్ అవ్వడం ఇండస్ట్రీలో కలకలం రేపుతోంది. ఈ సినిమా నుంచి విజయ్ ఇంట్రడక్షన్ సీన్, టైటిల్ కార్డ్స్, దళపతి కచేరీ అనే పాటలో కొంత భాగం సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఏకంగా ఐదు నిమిషాల ఫుటేజీ బయటకు రావడంతో చిత్ర బృందం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. వెంటనే అలర్ట్ అయిన టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఈ లీక్ వెనుక ఎడిటింగ్ లేదా పోస్ట్ ప్రొడక్షన్ టీమ్ ప్రమేయం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఈక్రమంలో.. ఈ లీకులపై దర్శకుడు హెచ్ వినోద్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రతి సీన్ వెనుక ఎంతోమంది కళ, కష్టం, కలలు దాగి ఉంటాయి. సినిమా విడుదలకు ముందే ఇలా సీన్లు లీక్ అవ్వడం నిజంగా బాధాకరం. దయచేసి ఎవరూ వీటిని షేర్ చేయకండి, చిత్ర బృందానికి మద్దతుగా నిలవండి” అంటూ ఆయన అభిమానులను కోరారు. విజయ్ చివరి సినిమా కావడంతో ఫ్యాన్స్ కూడా ఈ లీకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌లో విజయ్ సరసన పూజా హెగ్డే, మమిత బైజు నటిస్తుండగా.. బాబీ డియోల్, ప్రియమణి, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా వాస్తవానికి సంక్రాంతికే విడుదల కావాలి, కానీ సెన్సార్ అభ్యంతరాల వల్ల కోర్టు గడప తొక్కింది. ప్రస్తుతం ఈ లీకుల గొడవ సద్దుమణిగాక, కొత్త విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## ‘ఫౌజీ’పై భారీ అంచనాలు

### డిసెంబర్లో విడుదల ఖాయమా!




రెబల్ స్టార్ ప్రభాస్ ఈ ఏడాది సంక్రాంతి సందర్భంగా వచ్చిన ది రాజా సాబ్ చిత్రంతో ప్రేక్షకులను అలరించినప్పటికీ, ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఈ ఏడాదిలోనే ఒక భారీ హిట్‌తో తిరిగి ఫామ్‌లోకి రావాలని ప్రభాస్ పట్టుదలగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నఫౌజీ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రెండో ప్రపంచ యుద్ధం నేపథ్యంతో రూపొందుతున్న ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇప్పటికే సినిమా మెజారిటీ షూటింగ్ పూర్తవ్వగా, మిగిలిన భాగాలను వేగంగా పూర్తి చేయడానికి చిత్రబృందం కృషి చేస్తోంది.

మొదట ఈ చిత్రాన్ని దసరా కానుకగా విడుదల చేయాలని నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికీ, నిర్మాణ పనుల ఆలస్యం కారణంగా విడుదల డిసెంబర్‌కు వాయిదా పడే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. అయితే, ఈ ఆలస్యం ఎక్కువ కాకుండా ఉండేందుకు చిత్ర యూనిట్ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.ప్రస్తుతం ఒకవైపు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను దర్శకుడు హను రాఘవపూడి స్వయంగా తెరకెక్కిస్తుండగా, మరోవైపు ‘సెకండ్ యూనిట్’ భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌ను చిత్రీకరిస్తోంది. ఈ విధంగా రెండు బృందాలు సమాంతరంగా పని చేయడం ద్వారా సమయాన్ని ఆదా చేస్తూ షూటింగ్‌ను త్వరగా పూర్తి చేసే దిశగా ముందుకు సాగుతున్నారు.

క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నామని చిత్ర యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా ప్రభాస్ లుక్, హను రాఘవపూడి ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. తాజా సమాచారం ప్రకారం, అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తైతే ఈ ఏడాది చివర్లో అంటే డిసెంబర్‌లోనే ఫౌజీ ప్రేక్షకుల ముందుకు రావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. త్వరలోనే అధికారిక విడుదల తేదీని ప్రకటించే అవకాశముందని సమాచారం. సీతారామం వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత దర్శకుడు హను రాఘవపూడి నుంచి వస్తున్న ఈ చిత్రం ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో అన్న ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.